

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 280 పేజీలు : 8+16 వెల : 6.50


ఢిల్లీలో మరింత పెరిగిన వాయు కాలుష్యం

50 వేల మందికి నాలుగే టాయిలెట్లు.. గాజా శిబిరాల్లో దీనస్థితి

5లో

# పదేళ్ల సంక్షేమం చూడండి



కాగజ్‌నగర్‌లో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన ప్రజలు

## పార్టీ చరిత్ర చూసి ఓటు వేయాలి

### ఆకలిచావులు, ఆత్మహత్యలు లేని తెలంగాణను మీరు చూస్తున్నారు

### కల్యాణలక్ష్మి, షాదిముబారక్, అమ్మఒడి ఎక్కడైనా ఉన్నాయా?

### కాగజ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త:** ఎన్నిలు వస్తయ్..పోతయ్ ఓటుహక్కు వినియోగాన్ని ఆశామాసిగా వాడవద్దని పార్టీ చరిత్ర చూసి ఓటు వేయాలని, ఓటు ద్వారానే భవిషత్ నిర్ధేశించబడుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ఎస్ ఎం చేసిందో మీ కళ్లముందే ఉందన్నారు. తెలంగాణలో అప్పుడు ఆకలి చావులు, ఆత్మహత్యలు, బతకలేక వలస పోయే వాళ్లరని, పదేళ్లలో ఎంతో మారందని, ఆదివాసి గూడాలకు, లంబాడ తాండాలకు మిషన్ భగీరథ పథకం ≫2





## 11న మరోసారి రాష్ట్రానికి ప్రధాని

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రధానిమోడీ మరోసారి పర్యటించనున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోప్రధాని విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రధాని తోపాటు పలువురు జాతీయ నేతలు సైతం రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. ఈనెల 11 వ తేదిన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు మోడి వస్తున్నారు. ఈనెల 11వ తేదిన సాయంత్రం 4.45గంటలకు బేగంపేట విమానశ్రయం చేరుకోనున్నారు. 5గంటలకు సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌కు చేరుకుని 5.40గంటల నుంచి 40 నిమిషాల పాటు సభలో పాల్గొంటారు. అనంతరం 5.55గంటలకు బేగంపేట విమానశ్రయం చేరుకుని అక్కడిని మోడి ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.





బుధవారం కరీంనగర్‌లో బండి సంజయ్

## బిసిల్లో పేద వ్యక్తికే సిఎం ఛాన్స్

-బండి సంజయ్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తున డబ్బులు పంచారని ఆరోపించారు. కరీంనగర్‌లోనూ సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చే కుట్ర జరుగుతోందన్నారు. కరీంనగర్ ప్రజలెవరూ మోసపోవద్దని, బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో కరీంనగర్ అల్లాడుతున్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల్లోని పేదవర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. బుధవారం కరీంనగర్ పాతబజార్ శివాలయం నుండి కాపువాడ, మంగలివాడ, మారుతినగర్‌లో బండి సంజయ్ రెండవ రోజు పాదయాత్రలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి రోజు ≫2

రైతుల నుంచి నేతల దాకా..

## జోరుగా నామినేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్8:** అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ పర్వం జోరందుకుంది. రాష్ట్రంలో ఎన్నికల నామినేషన్ మరో రెండు రోజులే సమయం ఉండటంతో అభ్యర్థులు నామినేషన్ పత్రాలను వేగంగానే సమర్పిస్తున్నారు. ప్రధాన పార్టీల నుంచి స్వతంత్ర అభ్యర్థుల వరకు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. సూర్యపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా బొల్లం మల్లయ్య యాదవ్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు, పార్టీ సీనియర్ నేత శశిధర్‌రెడ్డితో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టా మధుకర్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలుసమర్పించారు. వరంగల్ ≫2

2లో



మళ్లీ రాగానే రైతుబంధు

## కటాఫ్ పరిశీలన

### ఇప్పటి దాకా జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమే

### పారిశ్రామిక వేత్తల సమావేశంలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్8:** రైతుబంధు పథకంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు ఇచ్చే రైతుబంధు కటాఫ్ విషయంలో పరిశీలన చేస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల ఇంటరెక్టీవ్ సెషన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. రాష్ట్రంలో రైతులకు తక్కువ భూమి ఉన్న అన్నదాతలకు తక్కువ... ఎక్కువ భూమి ఉన్న వారికి అధికంగా డబ్బులు వస్తున్నాయని గుర్తు చేశారు. దీనివల్ల కొంత మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గమనించామని తెలిపారు. మళ్లీ తాము అధికారంలోకి రాగానే ఈ అంశంపై పరిశీలన చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మళ్లీ పెట్టుబడుల ద్వారా ఆదాయాన్ని తీసుకువస్తున్నామని అన్నారు. అప్పు తీసుకొచ్చి ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్, పవర్ లాంటి వాటిల్లో రాష్ట్ర ప్రభుత్వం పెడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పారిశ్రామికవేత్తలు తమ సమస్యలను తెలిపారు. కొత్త పరిశ్రమలకు ఇచ్చినట్లే పాత కంపెనీలకు రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫార్మాతో పాటు చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమైందని ప్రశంసించారు. కర్ణాటక నుంచి వచ్చిన ఓ నాయకుడికి స్క్రిప్ట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో కర్ణాటకలో ఐదు గంటల విద్యుత్ ఇస్తున్నామని అంటే కింద కూర్చున్నవారు వారు నవ్వారని ఎద్దేవా చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. రాష్ట్రంలో 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని, ఇంకా చాలా ఉందని పేర్కొన్నారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే 24 గంటలు నీళ్లు ఇస్తామని కెటిఆర్ హామీ ఇచ్చారు. మళ్లీ ప్రభుత్వం రాగానే పారిశ్రామిక వేత్తల సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. ఇండస్ట్రీ పెట్టాలనుకునే వారికి 15 రోజుల్లోనే ≫2



ఎల్‌కె అద్వానీ 96వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజనాథ్ సింగ్



ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న పిల్లలు (ఫైల్)

## బాల, బాలికలతో ప్రచారంపై నిషేధం

### కలెక్టర్లకు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా బాల బాలికలను ఎన్నికల కార్యక్రమాల్లో ఉపయోగించడం, పాల్గొనడంపై నిషేధం ఉందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తెలిపింది. ఈ మేరకు బుధవారం కమిషన్ చైర్మన్ జె శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పిల్లలను ఎలాంటి ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండేటట్లు అన్ని రాజకీయ పార్టీలు, పాటించేలా చూడాల్సిందిగా జిల్లాలఎన్నికల అధికారులకు, జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల సందర్భంగా బాల బాలికలను ఎన్నికల ప్రచారం, ఎటువంటి ఎన్నికల కార్యక్రమంలో ఉపయోగించుకోవడాన్ని, పాల్గొనటాన్ని ఇదివేరకు నిషేదించిందని తెలిపారు. ఈ విషయంలో భాతర ఎన్నికల కమిషన్ అన్నిరాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు, ప్రధాన ఎన్నికల అధికారులకు, అన్ని గుర్తింపు పొందిన జాతీయ,రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు నిర్దిష్టమైన సూచనలు జారీ చేసిందని తెలిపారు.తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్, పైన తెల్పిన భారతఎన్నికల కమిషన్ ఆదేశాలను మరి ఒక సారి గుర్తుచేస్తూ పిల్లలను ఎలాంటి ఎన్నికల కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉండేటట్లు చూడాలని జిల్లాల కలెక్టర్లను కోరారు.

## కుటుంబ పార్టీలను తరిమి కొట్టాలి

### కేంద్ర పోర్టులు షిప్పింగ్ జలరవాణా మంత్రి సర్బానంద సోనోవాల్

### బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించిన కేంద్ర మంత్రి



సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్


**షాద్‌నగర్, నవంబర్ 8, (ప్రభాతవార్త):** అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు రెండు కుటుంబ పార్టీలేనని వాటిని తరిమి కొడితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని కేంద్ర పోర్టులు షిప్పింగ్ జలరవాణ శాఖ మంత్రి సర్బానంద్ సోనావల్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి అందెబాబయ్య నామినేషన్ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ ఆవరణలో అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ విజయ సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పోర్టుల షిప్పింగ్ జల రవాణ శాఖ మంత్రి సర్బానంద్ సోనావల్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుపేదలకు సరియైన న్యాయ పాలన అందించాలంటే అది బీజేపీతోనే సాధ్యమవుతుందని, కుటుంబ పార్టీలు అయిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తరిమి కొట్టాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు. గరిబ్ హటావో అని నినాదమిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 70 సంవత్సరాలు పాలించిన పేదల బ్రతుకులు ఏమీ ఆరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని, బీసీ కులాలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చెప్పే మాయమాటలను నమ్మి మళ్లీ ప్రజలు మోసపోవద్దని ఆయన కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి అందెబాబయ్య మాట్లాడుతూ... ఒక్కసారి ఆశీర్వదించి ఓట్లు వేయాలని, మీ సేవకుడిగా పనిచేసి షాద్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తామని గత ఎన్నికల హామీగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి నేటికి నేరవేర్చాలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. మన నీల్లు మనకు రావాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని ఆయన కోరారు. నరేంద్రమోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆయన అన్నారు. తనకు బీజేపీ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన బీజేపీ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ప్రజల ఆశీర్వదంతో వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టితో గెలుపొందుతానని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలచారి, నర్సింహ్మాగౌడ్, వెంకటేష్ గుప్త, చెంది మహేందర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, కిసాన్ మోర్చా వంశీకృష్ణ, పాతపల్లి కృష్ణారెడ్డి, మనోహార్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, ప్యాట ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రులవుతున్న 'అగ్ర'నేతలు

### విభేదాలకు దారితీసిన మూడో జాబితా!

### నీలం మధు విషయంలో జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ తగాదా

### అగ్రనేతల పోట్లాటతో నిలిచిన సూర్యాపేట, తుంగతుర్తి అభ్యర్థుల పేర్లు



**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తెలంగాణ శాసనసభ అభ్యర్థుల జాబితా పార్టీలో అంతర్గత విభేదాలను భగ్గుమనేలా చేసింది. మొదటి రెండు జాబితాలు విడుదల కారణంగా టికెట్టు ఆశించిభంగపడ్డ అభ్యర్థులు నిరసనలు చేపట్టారు, పార్టీ ఆఫీసులపై దాడులు చేశారు. జెండాలు తగలబెట్టారు. కాంగ్రెస్ ప్రకటించిన మూడో జాబితా మాత్రం టికెట్టు ఆశించిన భంగపడ్డ నాయకులు మాత్రమే అసంతృప్తి చెందలేదు వారి గాడ్ ఫాదర్‌లను ఆగ్రహంకు గురిచేసింది. ఫలితంగా మూడో జాబితాలో తుంగతుర్తి, సూర్యపేట్ నియోజకవర్గాలతో పాటు మరో రెండు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు విడుదల చేయకుండా 16మందితో జాబితా విడుదల చేశారు.ఇందులో రెండు గతంలో ప్రకటించిన వాటికి సవరణలతో విడుదల చేసినవి ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని తుంగతుర్తి, సూర్యపేట నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో అగ్రనేతలు సిగపట్లు పట్టుకుంటున్నారు,సూర్యపేట అభ్యర్థి ఎంపిక విషయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపి వెంకటరెడ్డి మధ్య మొదటి జాబితా విడుదల చేసిన నాటి నుంచి విభేదాలు కొనసాగుతూనే వున్నాయి. మూడో జాబితాలో ప్రకటించాల్సిన సూర్యాపేట అభ్యర్థి పేరు ఇప్పటికి అదే సస్పెన్స్ కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ 114 మంది అభ్యర్థుల ప్రకటన మూడు దశల్లో జాబితాను రూపొందించి విడుదల చేసింది. తుంగతుర్తి, సూర్యపేట, మిర్యాలగూడ, చార్మినాన్ అభ్యర్థుల పేర్లు ఇంకా ప్రకటించలేదు. సూర్యపేట నియోజకవర్గం అభ్యర్థిగా ఆర్ దామోదర్‌రెడ్డికి కేటాయించాలని జిల్లాలోని ≫2

## తుమ్మల ఇంట్లో పోలీసు సోదాలు

### ప్రచారంలో ఉన్న సమయంలో తనిఖీలు

### కక్షపూరితంగా వ్యవహరిస్తే తగిన మూల్యం

### కెసిఆర్ నా ముందు బచ్చా..

### మంత్రి అజయ్ స్థాయి ఎంత?

### డిపాజిట్ కోసమే చిల్లర పనులు

### కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 8:** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసాల్లో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటిలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం.

ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నాడని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంటే మరచిపోయారని ఓటమి ఖరారైందని ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎత్తుగడలకు పాల్పడటమేగాక పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టటంలేదన్నారు. కేసిఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినంతమాత్రన తాను తనతో వున్న కార్యకర్త కూడా బెదరడని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. నాపైకి పోలీసులను పంపి మరకను చెరుపుకోవడంకోసం మంత్రి అజయ్ తన ఇంట్లో కూడా సోదాలు నిర్వహించుకుంటాడని తుమ్మల స్పష్టం చేశారు.

## నేడు కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ ఆవిష్కరణ

2లో

# ఎన్నికల్లో గాలి మోటార్ల టేకాఫ్

**విమానాలు, హెలికాప్టర్లకు మస్తు డిమాండ్**

**మారిన రాజకీయ పార్టీల నేతల అభిరుచులు**

**సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్ అద్దె గంటకు రూ.2 లక్షలు**

**అభ్యర్థుల తరపున నేతల విస్తృత ప్రచారం**



**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాలి మోటార్లకు మస్తు డిమాండ్ ఏర్పడింది. రాజకీయ పార్టీల నేతల అభిరుచులు మారడంతో ఎన్నికల ప్రచారాల్లో హెలికాప్టర్లు, విమానాల వినియోగం పెరిగింది. గంటకు లక్షలాది రూపాయల అద్దె అయినా వాటిపైనే మక్కువ చూపుతున్నారు. ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకోవడంతో ప్రధాన రాజకీయ పార్టీల జాతీయ అగ్రనేతలు, రాష్ట్ర నేతలతోపాటు, స్టార్ క్యాంపెయినర్లు రాష్ట్రమంతటా సుడిగాలి పర్యటనలు చేసి తమ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు హెలికాప్టర్లు, చార్టర్డ్ విమానాలను వినియోగిస్తున్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వచ్చే జాతీయ పార్టీ నేతలు, స్టార్ క్యాంపెయినర్లే కాకుండా పార్టీ రాష్ట్ర నేతలు సైతం వీటిని అద్దెకు తీసుకుంటున్నారు. హంగూ, ఆర్భాటాలు, ఒత్తిడి లేకుండా, వేగవంతంగాను, సౌకర్యవంతంగా ప్రయాణించే వీలుండటమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుండడంతో అద్దె హెలికాప్టర్లు, విమానాలకు గిరాకీ జోరందుకుంది. గంటల వ్యవధిలోనే ఒక జిల్లా నుండి మరో జిల్లాకు వెళ్లి ఒకటి కంటే ఎక్కువ సభల్లో పాల్గొని ఎన్నికల ప్రచారం చేసే అవకాశం ఉండటం కూడా నేతలను గాల్లో చక్కర్లు కొట్టేలా చేస్తోంది. ఇక అద్దె విషయానికి వస్తే ప్రధాన పార్టీల నేతలు హెలికాప్టర్లు, విమానాల కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ఈ ఖర్చంతా ఎన్నికల్లో పోటీ చేస్తున్న సంబంధిత అభ్యర్థి ఖాతాలో పడుతుంది. జెట్‌సెట్‌గో, ఇండియన్ ఫ్లై సర్వీసెస్, బ్లేడ్ ఇండియా, అర్బన్ ఎయిర్ మొబిలిటీ వంటి వివిధ కంపెనీలు హెలికాప్టర్లు, జెట్ విమానాలను అద్దెకు ఇస్తున్నాయి. ఇందుకుగాను ప్రైవేటు ఏజెన్సీలతో పాటు సువిధ మొబైల్ యాప్ ద్వారా కూడా హెలికాప్టర్లతో సహా విమానాలను అద్దుకు తీసుకునే వెసులుబాటు ఉంది. అద్దెకు తీసుకోవాలనుకునే పార్టీల నేతలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఎయిర్ బస్ హెచ్ 130, ఎయిర్ బస్ హెచ్ 125, బెల్ 407 వంటి హెలికాప్టర్లను అద్దెకు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. ఇందులో ఐదుగురు వరకూ ప్రయాణించే వెసులు బాటు ఉంటుంది.

సాధారణంగా సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్‌కు గంటకు 1.50 లక్షల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకూ అద్దె చెల్లిస్తున్నారు. అదే రెండు ఇంజిన్ల సమార్థ్యం కలిగిన గాలి మోటారు అయితే గంటకు 2.75 లక్షల రూపాయల నుండి 3 లక్షల రూపాయల వరకూ సంబంధిత కంపెనీలు వసూలు చేస్తున్నాయి. ఇప్పటికే పోటీలో ఉన్న రాజకీయ పార్టీలు, వ్యక్తిగత రాజకీయ నాయకుల నుండి హెలికాప్టర్ల, విమానాల అద్దెకు అభ్యర్థనలు వస్తుండటంతో వాటిని సమకూర్చడం సంబంధిత సంస్థ యాజమాన్యాలకు పెద్ద సమస్యగా తయారయింది. ముందుగానే వివిధ పార్టీల నేతలు ముందస్తుగా బుక్ చేసుకోవడంతో వివిధ సంస్థల హెలికాప్టర్లు, విమానాలకు డిమాండ్ ఏర్పడింది. కాగా హెలికాప్టర్లు, విమానాలను అద్దెకు తీసుకోవాలంటే డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నియమ, నిబంధనలకు విధిగా పాటించాల్సి ఉంటుంది. దీనికి తగినట్లుగా ఎన్నికల సమయం కావడంతో వీటిని వినియోగించాలంటే ప్రత్యేక మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే. మంత్రులు, సీనియర్ రాజకీయ నేతలు రెండు ఇంజిన్లు ఉన్న హెలికాప్టర్ లేదా విమానంలో మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంఇ. వీఐపీ విమానాలను నడిపే పైలట్‌లు నిర్ధిష్ట రకం విమానం లేదా హెలికాప్టర్‌లో డీజీసీఏ నిబంధలనకు అనుగుణంగా ఫ్లయింగ్ గంటల అనుభవాన్ని కలిగి ఉండాలి. లేకుండా వాటిని వినియోగించేందుకు డీజీసీఏ ఎటువంటి అనుమతులు ఇవ్వదు.?ఇందుకు అనుగుణంగా ప్రధాన రాజకీయ పార్టీలు హెలికాప్టర్లు, విమానాలను అద్దెకు తీసుకుని ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్నాయి.

# బూత్ స్థాయిలోనే ఓట్లను కొనేద్దాం

**ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థుల వ్యూహాలు**

**ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఏజెంట్ల నియామకం**

**యువకులు, కాలేజీ విద్యార్థులకు ప్రాధాన్యం**

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో అభ్యర్థులు గెలుపు దిశగా వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఉదయాన్నే వారి ఇంటి ముందు బారులు కడుతున్నారు. సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఓటర్లను కలుసుకునేలా ప్రణాళికను రూపొందించుకుంటున్నారు. ఓవైపు ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తూనే మరోవైపు ఓట్లను రాబట్టుకునే వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, ప్రచార గడువు రెండు రోజుల ముందుగానే ముగియనుంది. దీంతో ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను చిత్తు చేసే ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా బూత్ స్థాయిలో నమ్మకస్తులైన వ్యక్తులను ఏజెంట్లుగా నియమించుకుంటున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలలో ఒక్కో పోలింగ్ బూత్‌లో 1400 ఓటర్లు ఉండాలని ఎన్నికల కమిషన్ నిర్దేశించింది. దీంతో ఆయా గ్రామాలలో ఎంత జనాభా ఉంటే అన్ని పోలింగ్ బూత్‌లు ఏర్పాటవుతాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన ఆయా పార్టీల అభ్యర్థులు బూత్‌లకు ఇంచార్జ్‌లను నియమించుకోవడంతో పాటు ఏజెంట్ల నియామక ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఏజెంట్ల పరిధిలోకి వచ్చే ఓటర్ల జాబితాను తయారు చేసుకుని వారిని వ్యక్తిగతంగా కలుసుకుంటున్నారు. ఏజెంట్లకు ప్రతీ రోజూ రూ. 500 వరకూ చెల్లించడంతో పాటు అవసరమైన సమయాల్లో ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఏజెంట్లుగా ముఖ్యంగా యువత, కాలేజీ విద్యార్థులను నియమించుకుంటున్నారు. కాలేజీ విద్యార్థులు అయితే, ఏ విషయాన్నయినా వెంటనే అర్థం చేసుకోగలుగుతారనీ, అభ్యర్థి పార్టీ, ఎన్నికల గుర్తు, సదరు అభ్యర్థి పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నది, ఇచ్చిన హామీలు వంటి అంశాలను ఓటర్లకు విశదంగా వివరించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పనిలో పనిగా ఓటర్లను కూడా ఇప్పటి నుంచే మచ్చిక చేసుకుంటున్నారు. అభ్యర్థులు ఒకవేళ వృద్ధులైతే వారిని పోలింగ్ బూత్ వరకు ఏ విధంగా తీసుకుని రావాలి ? వంటి రవాణా ఏర్పాట్లను సైతం ఇప్పటి నుంచే చేసుకుంటున్నారు. ఏ బూత్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు ? వారు ఎవరికి సన్నిహితంగా ఉంటారు ? అనే వివరాలను సేకరించి ఏకంగా బూత్‌లోని ఓటర్లందరినీ టోకుగా కొనే ప్రయత్నం చేస్తున్నారు.

ఇక ఏ ఎన్నికలో అయినా సాధారణంగా తమ విజయానికి మద్యం పంపిణీ కీలకంగా మారుతుందని నమ్ముతున్న అభ్యర్థులు ఓటర్లకు పంచడానికి సరిపడా మద్యం స్టాకును ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుంటున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు, గ్రామాల్లో తమకు నమ్మకస్తులైన వ్యక్తులకు సంబంధించిన రహస్య ప్రదేశాలలో దిగుమతి చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే ఓటింగ్‌కు ఒకరోజు ముందు మద్యాన్ని పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుని సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఎన్నికల ప్రచార గడువు ముగిసే సమయానికి పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేసే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే వాటిని తమకు అనువైన ప్రదేశాల్లో నిల్వ చేసి పెట్టుకుంటున్నారు.

# మాపై ఐటి దాడులకు కుట్ర

**పోలీస్ అధికారులు రాజ్యాంగబద్దంగా వ్యవహరించాలి**

**గోడగడియారాల్ని కూడా రాజకీయం చేశారు**

**కాంగ్రెస్‌లో చేరినప్పుడే దాడులు జరుగుతాయని ఊహించా: పిసిసి కో చైర్మన్ పొంగులేటి**



బుధవారం ఖమ్మంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 8:** పోలీస్ అధికారులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని నీచాతినీచంగా ప్రవర్తిస్తే ప్రతిఫలం అనుభవిస్తారని రాష్ట్ర పిసిసి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు అనుసరిస్తున్న విధానాలను ఉపసంహరించుకోని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికల్లో పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను పోలీసులను అడ్డం పెట్టుకుని బిఆర్‌ఎస్ పార్టీ కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. తాత్కాలికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఎన్ని దాడులు చేసిన బెదిరే ప్రసక్తి వుండదన్నారు. కొద్దిరోజుల్లోనే బిఆర్‌ఎస్ నేతల సూచనల మేరకు తనతోపాటు అనుచరుల మీద వ్యూహం పన్నుతున్నారని ఆరో పించారు. అక్రమంగా సంపాదించిన లక్షలాధి కోట్లతో ఓట్లను కొనాలని చూస్తున్న కేసిఆర్ పథకం నెరవేరదన్నారు.సియం కేసిఆర్ స్థాయి మరచి కరటక దమనకులు వాడిన పదం విచి త్రంగా ఉందని దానికి అర్థం ఏమిటో పరమార్ధం ఏమిటో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడినట్లుగా భావిస్తానన్నారు. కాంగ్రెస్‌లో చేరినప్పుడే ఈ దాడులు జరుగుతాయని తెలిసినప్పటికి కాంగ్రెస్‌ను నమ్ముకొని ఆ పార్టీలో చేరడంవల్ల మంచి అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ గూటి పక్షులు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని నేతల మీద ఫోకస్ చేసి ఐటి, ఈడి దాడులు ముందే ఊహించామన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు సహకారంతో ఈ దాడులకు పాల్పడుతున్నారని తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన కుమారుడు గోడ గడియారాలు ప్రతి ఒక్కరికి ఇచ్చిన సమయంలో రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. కేసిఆర్ వల్ల తాను ఏ పదవి పొందలేదని నీచాతినీచమైన దిగజారుడు రాజకీయాలు చేయడం తగదన్నారు. కాళేశ్వరం డామ్‌కు బాధ్యులైన వారిపై కేసులు పెట్టకుండా అరెస్టు చేయలేదని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కాళేశ్వరం రోల్‌మోడల్ ప్రాజెక్టని పదేపదే గొంతు చించుకున్న కేసిఆర్ ఎంత అవినీతికి పాల్పడింది దీనిని బట్టి విశదమవుతుందన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు ఏదోఒక సమయంలో వాష్‌అవుట్ అవుతాయని అన్నారు. ఒకవేళ కూలిపోతే కొన్ని వందల గ్రామాలు మునిగిపోయి నాశనం కాకముందే యుద్దప్రాతిపదికన కూలగొట్టి పునర్నిర్మాణం చేపట్టాలని డిమండ్ చేశారు. ఈ సమావేశంలో ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య, నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చావా శివరామకృష్ణ, స్వర్ణకుమారి పార్టీ అను బంధ సంఘాల బాధ్యులు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తాం

**రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోంది: కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే**

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి ప్రభుత్వంన అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీకుమార్ చౌబే అన్నారు. బుధవారం మీడియా సెంటర్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కెసిఆర్ సర్కార్, లిక్కర్ స్కాం, కరప్షన్ మీద పడిందన్నారు. ఆప్‌తో కలిపి లిక్కర్ స్కాం చేస్తుందన్నారు. కేజ్రీవాల్, కెసిఆర్ ఇద్దరు కలిసి ప్రజలను దోచుకుంటున్నారు. లిక్కర్ స్కాం చేసి దోచుకుతింటున్నారన్నారు. రాష్ట్రాన్ని నరకప్రాయంగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కూతరు లిక్కర్ స్కాంలో మునిగారన్నారు. త్వరలోనే శిక్షపడటం ఖాయమన్నారు. ఆమె జైలుకు వెళ్లడాన్ని ఎవరూ ఆపలేరని, కవితను ఎవరూ కాపాడలేరు అన్నారు. రాష్ట్రంలో చీకటి రోజులు పోయే రోజులు దగ్గర పడ్డాయని, బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రధాని మోడి బిసి ముఖ్యమంత్రి అంటూ హామి ఇచ్చారని, అది నెరవేరుస్తారన్నారు. గోవా ఎన్నికల్లో కేజ్రీవాల్ రూ.100కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు. మిషన్ భగీరథ పథకంలో కూడా కమిషన్లు తీసుకున్నారన్నారు. 24గంటు నీళ్ల వస్తాయని చెప్పారు, 4గంటలు కూడా రావడం లేదన్నారు. భాగ్యనగర్‌ను శరాబ్ నగర్‌గా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మద్యానికి బానిసలుగా తయారు చేస్తున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. బిఆర్‌ఎస్ సర్కారు సింగరేణికి కూడా ఆగం చేసిందన్నారు. దళితులకు దళిత బంధు ఇస్తానని మోసం చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇళ్లు అన్నింటా మోసం చేశారన్నారు. ప్రతి స్కీంలోను 30శాతం కమీషన్ తీసుకుంటున్నారన్నారు.తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని రద్దుచేస్తామన్నారు. సర్వే చేసిన అనంతరం డిజిటలైజేషన్ చేస్తామన్నారు. తెలంగాణలో అవినీతి రాజ్యం ఏలుతుందన్నారు. విశ్వంలోనే అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్ అని, అది కుటుంబ పార్టీ అన్నారు. రాహుల్ అవసరానికి తగినట్లుగా రూపం మార్చుకుంటున్నారన్నారు. బిఆర్‌ఎస్ సి టీం కాంగ్రెస్ అన్నారు. అవినీతి పరులతో ఐఎన్‌డిఐఏ కూటమిని ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు.

# ఇసుక కేసు : చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ 22కు వాయిదా



**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానం ముసుగులో అవినీతికి పాల్పడ్డా రని,రాష్ట్ర ఖజానాకకు భారీగా నష్టం తెచ్చారంటూ సీఐడీ విపక్షనేత నమోదు చేసిన కేసులో నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసారు. ఈ లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ హైకోర్టు సీఐడీని ఆదేశించింది.రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయ విచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, ఇతరత్రా తనను మానసికంగా వేధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో ఆరోపించారు. తనను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని చంద్రబాబు తన పిటిషన్‌లో కోర్టుకు వివరించారు.వైకాం గ్రెస్‌పార్టీ పాలనలో ఇసుక అక్రమాలు,అవినీతిపై తాను, ఇతర ప్రతిపక్షాలు కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు.తమ నోళ్లు మూయించాలనే తమపై కేసు పెట్టారని తెలిపారు.ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతుందన్నారు. ఈ అంశాన్ని విచారి స్తామని, సీఐడీ కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే చంద్రబాబుకు అనారోగ్య కారాణాలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ లభించింది. నిన్న హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలో ఆయనకు కంటి శుక్లాల శస్త్ర చికిత్స జరిగింది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

**నేడు చంద్రబాబు నిందితుడిగా ఉన్న ఫైబర్‌నెట్ స్కామ్ కేసు సుప్రీంకోర్టులో విచారణ**

ఏపీ సీఐడీ విపక్షనేత చంద్రబాబును నిందితునిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది..ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు తన లాయర్లు ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈ కేసు విచారణను గతంలో సుప్రీం కోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది.గురువారం ఈ కేసు విచారణ జరుగాల్సివుంది.ఈ కేసు కన్నా ముందు చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా వివిధ కేసుల్లో తనను అక్రమంగా చేర్చారంటూ సుప్రీం కోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయస్థానం తీర్పును ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే కేసులో సుప్రీం కోర్టు తీర్పు రిజర్వు చేసింది.



బుధవారం సంగారెడ్డిలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు సెంచరీ ఖాయం

**యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్**

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 8, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ సెంచరీ (100 స్థానాలు) కొట్టడం ఖాయమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైతులకు 24 గంటల కరెంటు కావాలెనా 3 గంటల కాంగ్రెస్ కావాలెనా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి ఆఫర్ ఇస్తున్నా సంగారెడ్డి నియోజకవర్గంలోని ఏ మండలానికైనా వెళ్లి చూసుకోవచ్చని, అందుకు ఏసి బస్సులు ఏర్పాటు చేస్తామని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ వచ్చింది కరెంటు ఖతం అయిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా అని ప్రశ్నించారు.ఉద్యమంలో పాల్గొనని వారికి అధికారం ఎందుకని నిలదీశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ గెలిస్తే కర్ణాటక, మహారాష్ట్రాలలో తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో ఉన్నారని దుయ్యబట్టారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేయరాదని కెటిఆర్ హితువుపలికారు. కెసిఆర్‌ను ఓడించేందుకు బిజెపి, కాంగ్రెస్ అగ్రనేతలంతా తెలంగాణకు వచ్చి ప్రచారం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్‌తోనే పోటీ అని బిజెపి ఖతం అయిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టుచేయలేదని అంటున్నారని, రాహుల్ గాంధీకి సైతం ఈడి కేసులు ఉన్నాయని, మరి రాహుల్‌ను అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 15లక్షలు ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని మంత్రి మండిపడ్డారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ప్రజా సేవకే అంకితం అవుతానన్నారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి అని పట్నం మాణిక్యం దుయ్యబట్టారు.

కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి కేటిఆర్‌ను బిఆర్‌ఎస్ నేతలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.



బుధవారం హైదరాబాద్‌లో మహాసభ పోస్టర్‌న్ ఆవిష్కరిస్తున్న మందకృష్ణమాదిగ తదితరులు

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించినప్పుడే మాదిగలకు న్యాయం

**11న పరేడ్‌గ్రౌండ్‌లో మాదిగ,ఉపకులాల విశ్వరూప మహాసభ: ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్దతే లక్ష్యంగా ఈనెల 11న మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తెలిపారు. సికింద్రాబాద్‌లోని పెరేడ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈసభకు దేశప్రధాన మంత్రి నరేంద్రమోడీ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటాల, వర్గీకరణ కోసం వేసి కమిషన్ల రిపోర్టులను వివరించారు. వరంగల్‌లో జరిగిన సభలో ప్రధానమంత్రి ప్రధాని మోదీ, అక్టోబర్ రెండోతేదీన హోంశాఖ మంత్రి అమిత్‌షా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించినప్పుడే మాదిగ, ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ అన్నారు. మాదిగ, ఉపకులాలకు ప్రధాన మంత్రి న్యాయం చేయగలరని విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు. 60ఏళ్ల నిరీక్షణ. 30ఏళ్ల ఉద్యమ లక్ష్యం దేశ ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు. మాదిగలను మనుషులుగా చూడటానికి నిరాకరించి ఈవ్యవస్థలో మాదిగ ఉపకులాలకు అండగా నిలబడటానికి ,మా ఆకాంక్షను నెరవేర్చడానికి దేశప్రధాని మంత్రి పెద్దమనుసుతో అంగీకరించారన్నారు. ఈసభకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఎస్సీ వర్గీకరణను కోరుకునే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా విశ్వరూప మహాసభకు తరలి రావాలని తరలి రాగాలని మాదిగ ఉపకులాలను కోరారు.

# చికిత్స పొందుతూ సిసిఎస్ సిఐ ఇఫ్తార్ మృతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 8 ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీసీఎస్ సీఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఓ కానిస్టేబుల్ చేతిలో హత్యకు గురైన ఇఫార్ అహ్మద్ బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందారు. వివాహేతర సంబంధం కారణంగా గతంలోనే రెండుసార్లు గొడవలు జరిగాయి. ఈక్రమంలో సీఐ ఇఫ్తార్ అహ్మద్ ప్రైవేట్‌భాగాల్లో కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఎస్‌వీఎస్ దవాఖానకు తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి తదుపరి మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ యశోదా హాస్పిటల్‌కు తరలించారు.

గత గురువారం నుంచి చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

# నేడు సిఎం కెసిఆర్ నామినేషన్లు

**ఉదయం గజ్వేల్‌కు వెళ్లి, తర్వాత కామారెడ్డి సభలో ప్రసంగం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్8:** బిఆర్‌ఎస్ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం (9వ తేదీన) నామినేషన్లు వేయనున్నారు. ఆయన పోటీ చేయబోయే గజ్వేల్, కామారెడ్డిలో ఒక్క రోజులోనే నామినేషన్లు దాఖలు చేస్తారు. ఆపై సాయంత్రం కామారెడ్డిలో జరిగే బిఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగిస్తారు. గురువారం ఉదయం10.45కు ఎర్రవెల్లి ఫాం హౌజ్ నుంచి గజ్వేల్‌కు హెలికాప్టర్‌లో బయలు దేరతారు. 11 నుంచి 12గంటల మధ్య గజ్వేల్‌లో నామినేషన్ వేస్తారు. తర్వాత తిరిగి ఫాం హౌజ్‌కు చేరుకుని లంచ్ చేస్తారు. మధ్యాహ్నం 1.40కి కామారెడ్డికి బయలుదేరతారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య కామారెడ్డిలో నామినేషన్ వేస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య కామారెడ్డి బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

# రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను 2 భాషల్లో సమర్పించాలి

**సిఇఒ వికాస్‌రాజ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్8:** రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను తెలుగు,ఆంగ్ల భాషల్లో సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళికి లోబడే మేనిఫెస్టోలోని పథకాలు ఉన్నట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు సీ విజిల్ యాప్ ద్వారా 3,205 ఫిర్యాదులు వచ్చాయన్నారు. 1961 ఫిర్యాదులు సరైనవిగా గుర్తించి ఆర్వోలు చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. ప్రకటనల కోసం పార్టీలు, అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రకటనల కోసం ఇప్పటి వరకు 36 అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈనెల 15లోపు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని, 10వ తేదీ తర్వాత ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు.

